


# అత్తగారు-కొత్తకోడలు

ఒక గ్రామంలో రత్తమ్మ అనే ఒకావిడ ఉంది. ఆవిడ పరమ గయ్యాళి. ఆమెతో ఎవ్వరికీ పొత్తుకుదిరేదే కాదు. కనిపించిన ప్రతివారితో, ఏ విధంగా తగువు పెట్టుకుందామా ? అని ఎదురు చూస్తుండేది.

రత్తమ్మకి 'నాగులు' అనే ఒక కొడుకు ఉన్నాడు. అతనికి యుక్తవయస్సు రాగానే పెళ్ళి చేయాలన్న ఉద్దేశ్యంతో, పెళ్ళి సంబంధాలు వెతకటం మొదలుపెట్టింది.

నాగులు చాలా మంచివాడు. ఆ గ్రామంలోనే, ఉంటున్న ఒకధనవంతుని యింట్లో, పని చేస్తూ, డబ్బు సంపాదించెడివాడు. నాగులు అందంగాకూడ ఉంటాడు. అందువలన, అతనిని పెళ్ళిచేసుకోవాలని, చాలా మంది ఆడపిల్లలు ఉభలాట పడేవారు. కానీ, నాగులుని పెళ్ళి చేసుకునీ, రత్తమ్మతో బాధపడలేక, మానుకున్నారు.

చివరికి, ఆ గ్రామంలో వాళ్ళెవరూ, రత్తమ్మ కొడుక్కి, పిల్లనివ్వటానికి ఒప్పుకోలేదు. కానీ, రత్తమ్మ సంగతి తెలియని ప్రక్కగ్రామం వాళ్ళు ఒకళ్ళు, పిల్లనిస్తామని, వచ్చారు. పిల్లపేరు నర్మద, పిల్ల కూడా అందంగా ఉండుటవలన, రత్తమ్మ పెళ్ళికి వెంటనే ఒప్పుకుంది.

తర్వాత వారంరోజులకే పెళ్ళి జరిపించేసి, కోడల్ని కాపురానికి తీసుకువచ్చింది రత్తమ్మ. కొత్తకోడలు అవటము వలన, రత్తమ్మ కోడల్ని ఏమీ అనకుండా, ఒక వారంరోజులపాటు బాగానే చూసుకుంది. తర్వాత, యింటిచాకిరి అంతా కోడలిచేతే చేయించడము మొదలుపెట్టింది. కోడలికి తిండికూడా సరిగ్గా పెట్టటము మానేసింది. ప్రతిదానికీ, ఏదోవిధంగా సాధిస్తూ ఉండేది! ఏనుగులాంటి మనిషి, పీనుగులా అయిపోవటము చూసి నాగులు, ఒకరోజు తన

రచన : జి. రామలక్ష్మి



భార్యతో, "నర్మదా! తిండి సరిగ్గా తినటం లేదా? యింతసన్నగా అయిపోయావు? మీవాళ్ళ గురించి, ఏమైనా బెంగపెట్టుకున్నావా? లేకుంటే, మా అమ్మ నిన్ను అన్నము పెట్టకుండా ఏమైనా బాధపెడుతోందా?" అని అడిగాడు.

తన తల్లిమీద చాడీలు చెప్తోందని, అనుకుంటాడేమోననీ—

"అబ్బే, ఏంలేదండీ! నేను బాగానే ఉన్నాను! మీకళ్ళకు చిక్కిపోయినట్లుగా, కనిపిస్తున్నానేమో?" అంది తడబడుతూ.

ఒకరోజు రాత్రి అత్తా కోడళ్ళిద్దరికీ ఎలాగో పొత్తుకుదిరింది.

"అమ్మాయి! మనమిద్దరము కలిసి అప్పడాలపిండి విసిరి, అప్పడాలు చేసుకుందామా?" అంది రత్తమ్మ.

"సరే అత్తయ్యా, చేసుకుందాము" అంది నర్మద. ఇద్దరూ కలిసి, అప్పడాలపిండి విసరటానికి, తిరగలివేసి చెరోవైపూ కూర్చున్నారు. ఇద్దరూ విసురుతున్నారు.

పిండి తానే బాగా విసురుతున్నానంటే నే బాగా విసురుతున్నానని అత్తా కోడళ్ళు ఇద్దరూ గొడవపడ్డారు. ఆ ఘర్షణ క్రమంగా పెద్దదయింది.

పనికి వెళ్ళిన నాగులు యింకా రాలేదు.

వీరిద్దరి గొడవ అంతావింటున్న దొంగ యిదే సమయం కదా, అనీ, వాళ్ళప్రక్క నుంచే మెల్లిగా లోపలికి ప్రవేశించాడు. ఎలాగయినా యిద్దరినీ బుట్టలో వెయ్యాలనుకున్నాడు.

''అమ్మా ! ఎందుకే అనవసరంగా తగవు లాడుకుంటున్నారు యింక ఊరుకోండి ?'' అన్నాడు.

రత్తమ్మ, తనకొడుకే అలా అంటున్నా డనుకుంది.

"వినరా బాబూ !, నీ పెళ్ళాంకూతలు, నేను ఎంతోకష్టపడి పిండివిసిరితే, అది తన ప్రతాపమే అంటోంది !" అంది, రత్తమ్మ.

"అవునండీ, యిన్నాళ్లూ పోనీలే ఎందు కనీ, మీరడిగినా, నేను అసలు నిజం చెప్ప లేదు." అని తన కష్టాలన్నీ చెప్పుకుంది.

"ఇదిగో, మీలో మీరు దెబ్బలాడుకో కుండా, నేను చెప్పినట్లు చెయ్యండి, మీ యిద్దరిలోనూ, ఆ అప్పడాలపిండి ఎవరు ఎక్కువగా తింటారో, వాళ్ళే, పిండి విసర డం బాగా వచ్చినవాళ్ళు, ఊఁ...., కాని వ్వండి'' అన్నాడు దొంగ.

దొంగ అనటమే తడవుగా, అత్తాకోడ ళ్ళిద్దరూ, ఆ అప్పడాల పిండిని రెండు చేతుల్తోనూ, తీసుకునీ, నోట్లో పోసు కున్నారు.

అప్పడాలపిండి నోట్లోపోసుకోగానే అత్తా కోడళ్ళిద్దరినోళ్ళూ అంటుకుపోయాయి.

పిండి బయటికిరాదు ! లోపలికి పోదు ! నోరు గట్టిగా అతుక్కుపోయింది.

దొంగ ధైర్యంగా, నగలూ, బట్టలూ, సామాన్లూ, తనకు కావలిసినవన్నీ, చక్కగా సర్దుకునీ, మూట కట్టుకునీ, ఉడా యించాడు.

